


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 318 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 20 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :318 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 20 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

- మొన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం
- విజేతలపై అభినందనల వర్షం
- తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి
- కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య
- తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన

- మిగతా 2లో



## గిరిపుత్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బల్లగరువు గ్రామ పర్యటన సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేసి మరోసారి మాట నిలబెట్టుకున్నారు. బల్లగరువు, వెలగపాడు, కొరపర్తి గ్రామాల్లో సుమారు రూ.కోటి విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఉప ముఖ్యమంత్రి గతంలో బల్లగరువు పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. తాగునీరు, అంగన్వాడీ భవనాలు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఆయన, ఆ హామీలను కార్యరూపంలోకి తీసుకొచ్చారు. మహిళలు, చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో బల్లగరువు, వెలగపాడు, కొరపర్తి గ్రామాల్లో మూడు అంగన్వాడీ కేంద్రాలను రూ. 55 లక్షల వ్యయంతో

- మిగతా 2లో

## రామాయపట్నం పోర్టుపై జగన్ సంచలన ఆరోపణలు..

# కూటమి సర్కార్ తీరుపై ఫైర్

- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్



**పెన్ పవర్ డెస్క్:** రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే

- మిగతా 2లో

## గడువులోనే పనులు పూర్తి.. జాప్యానికి తావులేదు



**పెన్ పవర్ డెస్క్:** పాలకొల్లులో కోట్లాది రూపాయల వ్యయంతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పాలకొల్లులోని తన క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2లో



## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

# తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

- మిగతా 2లో

# ఓడలరేవు బీచ్‌లో విషాదం

## సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి

- కోనసీమ ఓడలరేవు బీచ్‌లో తీవ్ర విషాదం
- సముద్ర స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతు
- తొలుత ఇద్దరి మృతదేహాలు లభ్యం
- ఆ తర్వాత మరో యువకుడి మృతదేహం లభ్యం
- సెలవులకు ఊరికొచ్చి ప్రాణాలు కోల్పోయిన యువత

- మిగతా 2లో



## జానీమాస్టర్ వివాదం పరిష్కారం... నిషేధం ఎత్తివేసిన ఫెడరేషన్



- టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ వివాదానికి ఫిల్మ్ ఫెడరేషన్ తెర
- కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై విధించిన నిషేధం ఎత్తివేత
- సమస్య పరిష్కారానికి చొరవ చూపిన చిరంజీవి, బాలకృష్ణ
- సుమలత నాయకత్వంలోనే డ్యాన్సర్స్ యూనియన్ కొనసాగుతుందని స్పష్టత
- ఈ నెల 26న జనరల్ బాడీ మీటింగ్‌లో తుది నిర్ణయాలు

- మిగతా 2లో

## ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ..

# విపక్షాల వాకౌట్

- నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- నిన్న అఖిలపక్ష భేటీలో గందరగోళం
- టీఎంసీ రెబల్ ఎంపీలను ఆహ్వానించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు
- నిరసనగా సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేసిన విపక్ష నేతలు
- రెబల్ ఎంపీలకు ఇంకా స్పీకర్ ఆమోదం లేదని విపక్షాల వాదన
- గుర్తింపు కోరిన పార్టీలను పిలిచామని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

**పెన్ పవర్ డెస్క్:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# వచ్చే ఎన్నికలకు జగన్ యుద్ధరీతిని మార్చారా?

గన్ వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సిద్ధమవుతున్నారా? అంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎప్పుడూ దేనినీ తోసిపుచ్చలేం. ప్రచారమని ఇప్పుడు అనుకున్నా.. బలమైన ప్రత్యర్థిని మట్టికరిపించాలంటే తన బలగాన్ని కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. అదే యుద్ధనీతి. రీతి కూడా. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అయితే కూటమి పాలనపై వామపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. చంద్రబాబు పాలనపై విరుచుకుపడుతున్నాయి. అలాగే ప్రతి సమస్యపై పోరాడుతున్నాయి. మరొకవైపు కూటమి లో జరుగుతున్న ప్రతి ఘటనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎర్రదండు కార్యక్రమాలను రూపొందించుకుంది.

**కూటమిలో బీజేపీ ఉండటంతో...**

కూటమిలో బీజేపీ ఉండటంతో సహజంగానే వామపక్షాలు జగన్ కు చేరువవుతాయంటున్నారు. అలాగని జగన్ కూడా బీజేపీకి దూరం కాదు. కానీ ప్రత్యక్షంగా పొత్తు లేదు కాబట్టి వైసీపీతో కలసి నడవటానికి ఎర్రన్నలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీపీఐ నేత రామకృష్ణ ఇటీవల కాలంలో పదే పదే విమర్శలు చేయడం, సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సయితం ప్రతి అంశంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగేఇక సీపీఎం తొలి నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగానే గళం విప్పుతూనే ఉంది. ఈ రెండు పార్టీలతో కలసి జగన్ వెళతారన్న ప్రచారం జరుగుతుంది.

**ఇప్పటి వరకూ ఒంటరిగానే...**

ఇప్పటి వరకూ జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వచ్చారు. వామపక్షాలు మాత్రం ఒకసారి పవన్ తో కలసి పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఆ మాట కొస్తే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వామపక్షాలకు ఇప్పటి వరకూ ప్రాతినిధ్యం లేదు. అయితే జగన్ కు తన బలం, బలగంపై అపార నమ్మకం ఉంది. ఒంటరిగానే పోటీ చేయాలన్న తపన ఉంది. కానీ కూటమిని ఎదుర్కొనాలంటే ఓటు బ్యాంకు లేకపోయినా గట్టి వాయిస్ ఉన్న వామపక్ష పార్టీలు తోడుగా నిలిస్తే కొంత రాజకీయంగా ఉపయోగం ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ లేకపోయినా వామపక్షాలతో జగన్ పొత్తు పెట్టుకునే అవకాశాలు మాత్రం కొట్టిపారేయలేం.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు ..!

- నమ్మించి వంచించిన సబ్ రిజిస్ట్రార్ ..?
- ఆ అద్దె ఇంట్లోనే అధికారి ఓ మహిళతో సహ జీవనం
- ఆ మహిళ ఎవరు ... కమల్ హాసన్ 2.0 ఎపిసోడ్ -5 లో
  వృద్ధుడి నమ్మకమే పెట్టుబడిగా కలప అక్రమ తరలింపు!
- మాయమైన లక్ష విలువైన వేగేశ కలప
- సైజుల వారీగా కారులో సర్దేసిన సబ్ రిజిస్ట్రార్!
- బాధిత వృద్ధుడి నిస్సహాయత
- 79 ఏళ్ల వయసులో న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు!
- రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్ సీరియస్ యాక్షన్
- విచారణకు 2024 లోనే అధికారిక ఎండార్స్‌మెంట్!
- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరిన ఫైల్
- తప్పించుకోలేని సాక్ష్యాలతో విచారణ గండం!
- సబ్ రిజిస్ట్రార్ బెదిరింపులకు వృద్ధుడు బలి..?




**చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతలో ఉన్న ప్రభుత్వ అధికారి పైనే కలప అక్రమ తరలింపు ఆరోపణలు రావడం భీమడోలులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 79 ఏళ్ల వృద్ధుడి ఫిర్యాదు, 2024లో జిల్లా రిజిస్ట్రార్ ఇచ్చిన విచారణ ఆదేశాలు, ఇప్పుడు మళ్లీ వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది.**

**ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు /భీమడోలు, జూలై 19 :**

ప్రజల ఆస్తులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాల్సిన రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న ఒక ప్రభుత్వ అధికారి పైనే అక్రమాల ఆరోపణలు రావడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. భీమడోలు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన వాసిరెడ్డి రాఘవేంద్ర ప్రసాద్ తనకు అద్దెకు ఇచ్చిన ఇంటి యజమాని అయిన 79 ఏళ్ల వృద్ధుడికి చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన వేగేశ కలపను అక్రమంగా తరలించారని బాధితుడు చేసిన ఫిర్యాదు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. బాధితుడి వాదన ప్రకారం, ఇంటి ప్రాంగణంలో నిల్వ ఉంచిన ఖరీదైన వేగేశ కలపను సైజుల వారీగా వేరు చేసి కారులో తరలించారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలతో పాటు తన వద్ద ఉన్న ఆధారాలను రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన జిల్లా రిజిస్ట్రార్ 2024లోనే అధికారిక ఎండార్స్‌మెంట్ జారీ చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అనంతరం సంబంధిత ఫైల్ భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరినట్లు తెలుస్తోంది. ఆరోపణలపై విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉందని అప్పట్లోనే సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

బాధితుడు తనకు న్యాయం జరగకపోవడంతో పలుమార్లు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, వృద్ధాప్యంలో తీవ్ర మానసిక వేదనను ఎదుర్కొన్నానని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తనపై ఒత్తిళ్లు, బెదిరింపులు కూడా వచ్చాయని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో మరో కీలక అంశంగా బాధితుడు విజయ రత్నం తీవ్ర మానసిక క్షోభకు గురై అనంతరం ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని సమాచారం. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా సంబంధిత విచారణ సంస్థల నిర్ధారణ వెలువడాల్సి ఉంది.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు, బాధిత కుటుంబ సభ్యుల వాదనలు, అందుబాటులో ఉన్న పత్రాలు, విచారణ పురోగతిపై పెన్ పవర్ దినపత్రిక ప్రత్యేక కథనాల శ్రేణిలో తదుపరి ఎపిసోడ్‌లో మరిన్ని వివరాలు వెల్లడించనుంది. ముఖ్యంగా బాధితుడి భార్య వెల్లడించనున్న అంశాలు ఈ కేసులో కొత్త కోణాలను వెలుగులోకి తెచ్చే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**కలప చోరీ కేసులో తీవ్ర మానసిక క్షోభతో ప్రాణాలు కోల్పోయిన విజయ రత్నం.? భీమడోలు సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై తదుపరి ఎపిసోడ్ 5 లో విజయ రత్నం భార్య సంచలన వివరణ.. మరిన్ని నిజాలు పెన్ పవర్ పాఠకుల కోసం**

# ఒడలరేవు బీచ్‌లో విషాదం

## సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి

కోనసీమ జిల్లాలో ఆదివారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు అలల ఉద్ధృతికి గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది.వివరాల్లోకి వెళితే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన తొమ్మిది మంది కుటుంబ సభ్యులు ఆదివారం పిక్నిక్ కోసం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు. వీరిలో అరవింద్ (23), శ్రీరామ్ (17), మంచిల సాయి సముద్రంలో స్నానానికి దిగారు. అయితే, అలల తాకిడికి వారు అదుపుతప్పి సముద్రంలో కొట్టుకుపోయారు.దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. మత్స్యకారుల సహాయంతో గాలించగా, అరవింద్, శ్రీరామ్ మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన మరో యువకుడు సాయి మృతదేహాన్ని కూడా వెలికితీశారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో చదువు, ఉద్యోగాల నిమిత్తం ఉంటూ ఇటీవలే సెలవులపై సొంత గ్రామానికి వచ్చిన యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకేసారి ముగ్గురు యువకులు మృతి చెందడంతో మాచవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సముద్ర తీరంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

- మొదటి పేజి తరువాయి

విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. "కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి" అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు 'పుష్ప 2', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

# జానీమాస్టర్ వివాదం పరిష్కారం... నిషేధం ఎత్తివేసిన ఫెడరేషన్

టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో కొన్నాళ్లుగా కొనసాగుతున్న వివాదానికి ఫిల్మ్ ఫెడరేషన్ మధ్యవర్తిత్వంతో శుభం కార్డు పడింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై విధించిన శాశ్వత నిషేధాన్ని ఫెడరేషన్ అధికారికంగా ఎత్తివేసింది. సినీ పెద్దలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ చొరవ చూపడంతో ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమైంది.

ఆదివారం ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ భేటీకి దర్శకులు, నిర్మాతల మండలి ప్రతినిధులతో పాటు జానీ మాస్టర్, డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత హాజరయ్యారు. వివాదానికి దారితీసిన పరిస్థితులపై జానీ మాస్టర్, సుమలత ఇచ్చిన వివరణతో ఫెడరేషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం జానీ మాస్టర్‌పై విధించిన నిషేధాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈ వివాదం కారణంగా ఎంతో మంది డ్యాన్సర్లు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న మెగాస్టార్ చిరంజీవికి, అండగా నిలిచిన నందమూరి బాలకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి స్వయంగా తనతో, శేఖర్ మాస్టర్‌తో మాట్లాడి సమస్యను అర్థం చేసుకున్నారని, బాలకృష్ణ కాకినాడ నుంచి ఫోన్ చేసి సర్దుకుపోవాలని సలహా ఇచ్చారని వివరించారు.అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ, డ్యాన్సర్ల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డ్యాన్సర్లు ఇచ్చే రూ.100 చందాతోనే అసోసియేషన్ నడుస్తోందని, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహాయం చేసిన చిరంజీవికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఇది తమ కుటుంబ సమస్య అని, ఇప్పుడు అంతా సద్దుమణిగిందని నిర్మాతల మండలి ప్రతినిధులు అన్నారు. అసోసియేషన్ నుంచి రాజీనామా చేసిన సభ్యులంతా తిరిగి కలిసికట్టుగా పనిచేస్తారని ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జనరల్ సెక్రటరీపై చర్యల విషయంలో ఈ నెల 26న జరిగే జనరల్ బాడీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై సుమలత నాయకత్వంలోనే డ్యాన్సర్స్ అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని ఆయన తేల్చిచెప్పారు. దీంతో యూనియన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పూర్తిగా తొలగిపోయాయి.

# గడువులోనే పనులు పూర్తి.. జాప్యానికి తావులేదు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం నిర్వహించిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం, ముస్లిం షాదీఖానా, గౌడ–శెట్టిబలిజ కళ్యాణ మండపం, 27వ వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, టిడ్కో గృహాల మౌలిక వసతులు, వంద పడకల ప్రభుత్వాసుపత్రి సుందరీకరణ, ఎన్టీఆర్ కళాక్షేత్రం, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉద్యానవనం, మంచినీటి చెరువుగట్టు సుందరీకరణ, తూర్పు కాపుల కళ్యాణ మండపం, ఫిషర్‌మెన్ సామాజిక భవనం తదితర పనులపై శాఖలవారీగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ "ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు .ప్రజల డబ్బుతో చేపడుతున్న పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని,పనులు ఆలస్యం కావడానికి ఎలాంటి కారణాలు చెప్పొద్దు. జాప్యం జరిగితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టు సంస్థలపై బాధ్యత ఉంటుంది" అని స్పష్టం చేశారు.నెమ్మదిగా సాగుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, సంబంధిత నిర్మాణ సంస్థల ప్రతినిధులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక, పరిపాలనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. "పాలకొల్లును అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి" అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్ రాజకుమార్, డిపిఓ వీరబ్రహ్మం , పబ్లిక్ హెల్త్ డి ఈ విజయ్, వివిధ శాఖల ఇంజినీర్లు, పాల్గొన్నారు.

# ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

- మొదటి పేజి తరువాయి

అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు. టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.

ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి.. తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు.జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాండు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు.ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

# గిరిపుత్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

నిర్మించారు. బల్లగరువు, వెలగపాడులో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించగా, కొరపర్తిలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ద్వారా అంగన్వాడీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించారు. అదనంగా కొరపర్తి గ్రామంలో ఎంపీపీ పాఠశాల భవనాన్ని పునరుద్ధరించారు. తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేసి, నీటి సరఫరా పైప్‌లైన్లు వేశారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారు.

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గిరిజనులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## రామాయపట్నం పోర్టుపై జగన్ సంచలన ఆరోపణలు..

# కూటమి సర్కార్ తీరుపై ఫైర్

- మొదటి పేజి తరువాయి

పూర్తయ్యాయని ఆయన వివరించారు.

ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# మౌలిక వసతుల కల్పనకే అధిక నిధులు మంజూరు

**చెమిడిదపాడు వద్ద రాళ్లవాగుపై 2కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**

**రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే**

**మాచవరం, పెదపవని బ్రిడ్జిలను కూడా త్వరలో నిర్మిస్తామన్న ఎమ్మెల్యే**

**కందుకూరు సమీపంలో ఎర్రవాగు, చుట్టుగుంట రోడ్డులో వాగులు, మాచవరం వద్ద కొత్త బ్రిడ్జీ నిర్మాణాల కోసం ప్రతిపాదనలు**

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గుడ్లూరు మండల ప్రజలు**







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 19**


మౌలిక వసతుల కల్పనకే అధిక నిధులు మంజూరు చెయ్యడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చిమిడితపాడు వద్ద రాళ్ళవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి ఆదివారం భూమిపూజ చేశారు. తొలుత శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులతో పాటు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్ స్వామి వేదమంత్రాలు వినిపించగా, ఎమ్మెల్యే టెంకాయ కొట్టి నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం, స్థానిక పాలకుల చేతగానితనం కారణంగా కందుకూరు నియోజకవర్గంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని, కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మోక్షం కలిగిందన్నారు. అలాగే అవసరమైన చోట్ల కొత్త బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, ప్రజలు పడుతున్న ఒక్కొక్క ఇబ్బందిని తొలగించేలా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నా అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ప్రజారవాణాకు సంబంధించి మౌలికవసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. వర్షం కురిస్తే రాళ్లవాగు తీవ్రరూపం దాల్చి రాకపోకలకు ఆటంకం కలుగుతుందన్నారు. తాను కూడా అనేకసార్లు ఈ మార్గంలో ఇబ్బంది పడ్డానని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఈ సమస్య తీవ్రతను, బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరాన్ని, గతంలో నెల్లూరు కలెక్టర్ గా పనిచేసిన ఆనంద్, ఇతర అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. అయితే ప్రస్తుతం నిర్మాణానికి 2 కోట్లు సరిపోవని, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి అదనంగా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. మన్నేరుపై పెదపవని, సీతారామపురం, మాచవరం గ్రామాల వద్ద, ఇంకా కందుకూరు సమీపంలోని ఎర్రవాగు, చుట్టుగుంట రోడ్డులో వాగులపై ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరినందున.... వాటి స్థానంలో కొత్త నిర్మాణాల కోసం ప్రతిపాదనలు తయారు చేయించినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో వాటి నిర్మాణానికి కూడా శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే అన్నారు. రాళ్లవాగుపై నిర్మించబోయే బ్రిడ్జి గుండా ఏళ్ల తరబడి తాము పడుతున్న అవస్థలు తీరబోతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తూ, అక్కడికి వచ్చిన నేతలు, ప్రజలు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, సభ్యులు దివి శేషమ్మ, షేక్ పెదబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ ప్రసాదరావు, ఈఈ వేణుగోపాల్ రావు, డిఈ కృష్ణారావు, ఏఈ అనిల్, కాంట్రాక్టర్ గుళ్ళా సుధాకర్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గిరిబాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు చిత్తూరి మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, వర్ధినేని వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు కారసాల బ్రహ్మయ్య, దామా వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు కారసాల శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ, నూతలపాటి బుల్లియ్య, రావూరి వేణు, పువ్వాడి వేణు, కాపులూరి మాల్యాద్రి, చెన్నారెడ్డి మహేష్, మేకపోతుల రాఘవులు, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, అల్లం సుమతి, జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, తల్లపనేని పార్వతి, మద్దసాని శ్రీను, గద్దగుంట శ్రీను, కాకు నాగేశ్వరరావు, చాపల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోరింటా...పూచింది కొమ్మా లేకుండా...!!

**ఆషాఢంలో ఆడవారికి ప్రత్యేకమైన ఆభరణం**

**సాంప్రదాయం వెనుక సైన్స్ కూడా.. -అరచేతుల అలంకరణకు అందం...**

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 19**



భారతీయ సాంప్రదాయాలలో ప్రతి సాంప్రదాయం కూడా ఏదో ఒక రూపంలో మనిషి ఆరోగ్యానికి, అందానికి ముడిపడి ఉంటుంది. ప్రతి సాంప్రదాయం వెనుక సైన్స్ కూడా దాగి ఉండి ఆరోగ్య లక్షణాలను మానవ శరీరానికి ఉపయోగపడేలా సహకరిస్తుంది. అలాంటి సాంప్రదాయం ఆషాడం గోరింటాకు... పచ్చని ఆకుల్లో ప్రకృతి దాచిన ఎర్రని అందం... ఆ అందాన్ని అర చేతుల్లో కనిపించే ఆభరణం గోరింటాకు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయం, కుటుంబ బంధాలకు ప్రతీక, మహిళల ఆనందానికి నిలువెత్తు చిరునామా గోరింటాకు. కాలం మారినా, ఫ్యాషన్ మారినా గోరింటాకు మీదున్న మమకారం మాత్రం మారలేదు. ఆషాడ మాసం వచ్చిందంటే ప్రతి ఇంట్లో గోరింటాకు సందడి కనిపిస్తుంది. శ్రావణమాసం, నాగుల చవితి, వరలక్ష్మీ వ్రతం, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలు గోరింటాకు లేక పూర్తి కావని పెద్దలు చెప్పేవారు. ముఖ్యంగా పెళ్లికూతురి చేతులపై పండిన గోరింటాకు ఆమె కొత్త జీవితానికి శుభసూచకంగా భావిస్తారు. గోరింటాకు ఎంత ఎర్రగా పండితే అంత ప్రేమ లభిస్తుంది అనే నమ్మకం ఇప్పటికీ అనేక కుటుంబాల్లో కనిపిస్తూ వినిపిస్తూ ఉంటుంది.

**అందం వెనుక ఆరోగ్యం కూడా...**

గోరింటాకు అందంతో పాటు ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే గుణం దీనిలో ఉంది. చేతులు, కాళ్లలోని వేడిని తగ్గించడంలో, చర్మాన్ని ప్రశాంతంగా ఉంచడంలో ఇది ఉపయోగపడుతుంది. అందుకే ఆయుర్వేదంలో కూడా గోరింటాకుకు ప్రత్యేక స్థానం కల్పించారు. ఇదే కాకుండా వర్షాకాల సమయంలో రైతులు వ్యవసాయ పనులు చేయడం వలన అరచేతులు పాచిపోయి, వేలి గోళ్లు కూడా పుచ్చిపోయే పరిస్థితులు ఏర్పడతాయి. వీటిని ఆరోగ్యంగా ఉంచెందుకు గోరింటాకు అరచేతులకు వేస్తే అరచేతులు ఫంగస్ నుండి రక్షింపబడి ఆరోగ్యంగా మెరుస్తుంటాయి.

**వేగం వెనుక విషాదం...**

నేటి కాలంలో రసాయనాలతో తయారైన మెహందీ కోన్లు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు, వేగంగా పండిపోవాలని లక్ష్యంతో అనేక రసాయనాలతో తయారుచేసిన గోరింటాకు కోన్లు వలన అరచేతులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నాయి. సహజమైన గోరింటాకు ఆకులతో చేసిన రంగుకు ఉన్న అందం, సువాసన, భద్రతకు ప్రత్యామ్నాయం లేదు. ప్రకృతితో మమేకమయ్యే ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం మన బాధ్యత. గోరింటాకు కేవలం చేతులపై మెరిసే రంగు కాదు... అది అమ్మ ప్రేమ, అమ్మమ్మ జ్ఞాపకం, అక్కాచెల్లెళ్ల అనుబంధం, కొత్త జీవితంపై ఆశలు, భారతీయ సంస్కృతికి చిరస్మరణీయమైన ప్రతీక. ఈరోజుకి కూడా ఇంకా పల్లె ప్రాంతాలలో గోరింటాకుపై ఉన్న మమకారంతో ఆషాడ మాసంలో అరచేతులకు గోరింటాకు అందాలు కనిపిస్తుంటాయి.

# చినుకుపడితే... పోలేరమ్మ వీధి చెరువే!

**అధికారులు ఎక్కడ? ప్రజల గోడు ఎవరికి వినిపించదా?**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**

బురుజుపల్లి గ్రామంలోని పోలేరమ్మ వీధి ప్రజలకు వర్షా కాలం ఒక శాపంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా చాలు... వీధి మొత్తం మోకాళ్ల లోతు నీటితో నిండిపోయి చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు, మురుగునీరు కలిసి రోడ్డంతా నిలిచిపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దారిలోనే ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే కూలీలు, వృద్ధులు, మహిళలు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటితో పాటు మురుగునీరు కూడా ఇండ్ల మధ్య నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలఉత్పత్తికి ఆనవాలై అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "ఎన్నిసార్లు విన్నవించినా అధికారుల్లో స్పందంకారువైందంటూ గ్రామస్థులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై గ్రామ ప్రజలు పలుమార్లు సంబంధిత శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోరు? ప్రజల ఇబ్బందులు అధికారులకు కనిపించడం లేదా? అని నిలదీస్తున్నారు. ప్రజలు పన్నులు కడుతున్నా కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతే ఎట్లాగని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక రహదారి చెరువుగా మారినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పోలేరమ్మ వీధిలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, రహదారిని అభివృద్ధి చేసి వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో వర్షం కురిసేలోపు సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# పెన్ పవర్ కథనానికి స్పందించిన అధికారులు

**రోడ్డుకు ఇరువైపులా పెరిగిన సర్కార్ తుమ్మచెట్ల తొలగింపునకు చర్యలు**

**పెన్ పవర్ కథనం ప్రభావం.. రంగంలోకి దిగిన పుల్లల చెరువు మండల అధికారులు**




**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 19**

పుల్లల చెరువు మండలంలోని పుల్లల చెరువు--గారొంపెంట రహదారిపై రాకపోకలకు ప్రమాదకరంగా మారిన సర్కార్ తుమ్మచెట్లపై పెన్ పవర్ దినపత్రికలో "పొంచి ఉన్న ప్రమాదం..." శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కథనం ప్రచురితమైన వెంటనే సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసిన మండల అధికారులు, రహదారి వెంట పెరిగిన ముళ్ల పొదలను తొలగించే చర్యలు ప్రారంభించారు. రహదారికి ఇరువైపులా సర్కార్ తుమ్మచెట్లు, ముళ్లపొదలు విస్తరించి రోడ్డుపైకి వాలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో చర్యలు లేకపోవడంతో పెన్ పవర్ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. కథనానికి స్పందించిన మండల అధికారులు గ్రామ పంచాయతీ, సంబంధిత శాఖ సిబ్బందితో కలిసి రహదారిని పరిశీలించి, ప్రమాదకరంగా మారిన సర్కార్ తుమ్మచెట్లను జేసీబీ సహాయంతో తొలగించే పనులు చేపట్టారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తిస్థాయిలో శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, వాహనదారులు పెన్ పవర్ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా కారణంగానే అధికారులు స్పందించి పనులు ప్రారంభించారని పేర్కొన్నారు.


పెన్ పవర్
పొంచి ఉన్న ప్రమాదం...
epaper.penpower.in | 2026-07-14 | Page: 3
For more details, visit epaper.penpower.in

# పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 19**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు గారు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్. ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్‌కు చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.





# 22 నుంచి తల్లికి వందనం

-వారం రోజుల్లో తల్లిదండ్రుల ఖాతాల్లోకి రూ.13 వేలు

-అర్హుల జాబితా కూడా అదే రోజు

-జిల్లాలో 3.6 లక్షల విద్యార్థులు అర్హులు

-ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరువాత అందజేత

-సచివాలయాలకు జాబితాలు







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 19:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మక తల్లికి వందనం పథకం అమలుకు సిద్ధమైంది. విద్యార్థుల చదువును ప్రోత్సహిం చే లక్ష్యంతో ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈనెల 22న అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు అధికారిక ఉత్తర్వులు వెల్లడించాయి. ప్రతి విద్యార్థికి 13వేల రూపాయల చొప్పున ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోంది. పేద విద్యార్థుల విద్యపై తల్లిదండ్రులపై భారం తగ్గించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశ్యం. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'తల్లికి వందనం' పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు, ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో అర్హుల జాబితాలను అధికారు లు ఇప్పటికే రూపొందించారు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల జాబితాలను తయారు చేయాల్సి ఉంది. ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చదువుతున్న సుమారు 3.6 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం వర్తించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కుటుంబంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికి ఏటా రూ.15 వేల చొప్పున 'తల్లికి వందనం' పథకం కింద అందజేస్తామని కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. స్కూల్ అభివృద్ధి కోసం 2000 రూపాయలు మినహాయించి నేరుగా 13 వేల రూపాయలను తల్లులు ఖాతాలో జమ చేస్తారు. ఈ మేరకు గురువారం మార్గదర్శకాలు జారీచేసింది. ప్రకాశం జిల్లాలో 3.6 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకానికి అర్హులుగా అధికారులు గుర్తించారు. వీరికి సంబంధించి 3.6 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు వంతున రూ.397.80 కోట్లు జమ చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 10,120.78 కోట్లు తల్లుల ఖాతాలో జమ చేయనున్నారు.

**విద్యార్థుల చదువుకు ప్రభుత్వం పెద్దపీట...**

చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. తల్లుల ఖాతాల్లో జమ చేసే ఈమొత్తం విద్యార్థుల విద్యా అవసరాలకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. వచ్చే వారం ఈ నగదు బదిలీ కార్యక్రమంపై ప్రారంభం కానుంది. పాఠశాలలకు వెళ్లే పిల్లల తల్లిదండ్రులు ఈ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపే నగదు జమ ప్రక్రియ పూర్తికానుంది. గురువారం సాయంత్రం నిధుల విడుదలకు విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల22న గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హులు, అనర్హుల జాబితాలను ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ధ్రువీకరణ పూర్తయిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో అదే రోజు నుంచి ఆర్థిక సాయం జమ చేసే ప్రక్రియప్రారంభమవుతుంది. జాబితాపై ఎవరికైనా అభ్యంత రాలు లేదా ఫిర్యాదులు ఉంటే 22 నుంచి ఆగస్టు 3 వరకు స్వీకరిస్తారు. అనంతరం వాటిని పరిశీలించి ఆగస్టు 10 నాటికి అదనపు అర్హుల జాబితాను సిద్ధం చేస్తారు.

**నిబంధనలు మామూలే..**

ఈ పథకానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలనే కూటమి ప్రభుత్వం కొనసాగించిన విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ ఆదాయం నెలకు రూ.10,000లు, పట్టణ ప్రాంతాల్లో రూ.12,00లకు మించకూడదు. రేషన్ కార్డు కలిగి ఉండాలి. కుటుంబానికి 3 ఎకరాల్లోపు మగాణి,10 ఎకరాల్లోపు మెట్ట లేదా రెండూ కలిపి 10ఎకరాల్లోపు ఉండాలి. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఫోర్ వీలర్ ఉంటే పథకం వర్తించదు. ట్రాక్టర్లు, ఆటోలు, ట్యాక్సీలకు మినహాయింపు ఇచ్చారు.అలాగే సంవత్సరం కరెంట్ వినియోగం సగటున 300 యూనిట్లలోపు ఉండాలి. పురపాలిక పరిధిలో 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థిరాస్తిని కలిగి ఉండకూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ తర్వాత పింఛన్ పొందేవారు ఈ పథకానికి అనర్హులు.పారిశుద్ధ్య కార్మికులకు మినహాయింపు ఉంటుంది. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఇన్? కమ్? ట్యాక్స్ చెల్లిస్తే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారులు రాష్ట్ర గృహ డేటాబేస్లో ఉండాలి. ఈ ఏడాది అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు కూడా ఈ పథకం వర్తించేలా సిఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. దీంతో వారు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాపు ఉద్యమానికి ఊపిరి పోసిన నేత ముద్రగడ




**పొదిలి, పెన్ పవర్, జూలై 19**
కాపు ఉద్యమానికి ఊపిరి పోసిన మహానేత ముద్రగడ పద్మనాభమని కాపు నాయకులు చెప్పారు. ఆదివారం నాడు పొదిలిలో దివంగత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సమస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కాపు ఉద్యమానికి ముద్రగడ పద్మనాభం చేసిన సేవలను పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు పోగుల మల్లికార్జునరావు, దాసరి పిచ్చయ్య, బండారు సురేష్, వెలుగోలు కాశి, వీరిశెట్టి సురేష్, మలిశెట్టి సందీప్, సిహెచ్ వెంకటేశ్వర్లు, ముని శ్రీను, పోలు దాసు, గుమ్మడి శిరీష అమరనాథ్, లక్ష్మీ ప్రసన్న, ఎన్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ రథయాత్ర

### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**పెన్ పవర్, కంభం జులై 19**
కంభం పట్టణంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహోత్సవం లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులతో కలిసి సంప్రదాయ బద్ధంగా రథాన్ని లాగి జగన్నాథ రథయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్నాథ స్వామివారి విశిష్టత ను వివరిస్తూ హరేరామ హరేకృష్ణ నామం జపిస్తూ కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువ పూలమలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాయకంగా బాల విహార్ శిక్షణా తరగతులు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 19**
చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద నేతృత్వంలో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు క్రొత్త చూపును క్రొత్త రూపును సంతరించుకున్నాయి. సమయపాలనతో పాటు భాషా జ్ఞానానికి సంబంధించిన అంశాలకు స్వామి సత్యాత్మానంద పెద్ద పీట వేస్తున్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన కార్యక్రమంలో స్వామి సత్యాత్మానంద వర్ణమాల లోని అల్పప్రాణ మహా ప్రాణ అక్షరాలను ఎలా స్పష్టంగా పలకాలో విద్యార్థులకు నేర్పడంతో పాటు భగవద్గీత శ్లోకాల కంఠస్థ శిక్షణకు శ్రీకారం చుట్టారు. శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతుల వల్ల తమ పిల్లలు మాట్లాడే తీరుతో పాటు పెద్దలను గౌరవించే విధానం మరింత మెరుగుపడిందని చదువు పట్ల శ్రద్ధ కూడా పెరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పాఠశాలల విద్యార్థులతో పాటు పేర్న మిట్ట వంటి ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులకు హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 19**
విశాఖపట్నం, కూటమి ప్రభుత్వంలో సుమారు 11 వేల మంది ఉపాధ్యాయులకు సిపిఎస్ నుంచి ఓ పి ఎస్ కు మార్చిన సందర్భంగా విశాఖపట్నం స్వర్ణ భారతి స్టేడియంలో కృతజ్ఞతా సభ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలసి ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపే సభలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు ఉద్యోగస్తులకు, పేదలకు అండగా ఉంటుందని అన్నారు. సిపిఎస్ నుంచి ఓపిఎస్ కు మార్చిన ఉపాధ్యాయులు గుర్తుంచుకొని కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

## గ్రామ దేవతలకు బోనాలతో ప్రత్యేక పూజలు

**కొమరోలు గోపాలపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించిన 16వ రోజు వేడుకలు**

**గ్రామ దేవతలైన అంకాలమ్మ తల్లి, పోరేరమ్మ తల్లి ఆలయాలకు బోనాలతో భారీగా తరలివెళ్లిన భక్తజన సందోహం**

**కొమరోలు పెన్ పవర్ జూలై 19**
కొమరోలు మండలం గోపానిపల్లి గ్రామంలో నూతనంగా వెలసిన గ్రామదేవతులైన అంకాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి ఆలయాలకు కొమరోలు గోపానిపల్లె గ్రామాలకు చెందిన భక్తులు ఆదివారం బోనాలతో తరలివెళ్లి గ్రామ దేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపానిపల్లి లోని శివాలయం సమీపంలో గత నెలలో పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట,నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే గోపాలపల్లి గ్రామం వెలుపల అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కూడా అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి.. వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా తొలిరోజు కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి,,ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర తెలుగుదేశం పార్టీ నేతలు గిద్దలూరు హాజరుకాగా, వేడుకల ముగింపు సందర్భంగా మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు,, కొమరోలు వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంకయ్య చౌదరి, వైసీపీ నేతలు చెదుళ్ళ రమణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని ఎన్ తిరుపతి రాజు జాజం వెంకటరమణ సారే సుజాత, సారే జనార్ధన్ నాయుడు, బంగారు విశ్వరూపం, వీరం రెడ్డి మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గోల్కొండ అబ్దుల్ సుభాన్, ఆలయాలకు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించిన దాత బళ్ళారి కాంట్రాక్టర్ అంబటి భూపాల్ రెడ్డి తదితర నేతలు కార్యకర్తలు హాజరై ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంకాలమ్మ తల్లి పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ప్రారంభోత్సవ వేడుకలు,, విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా



ఘనంగా జరిగాయి. ఆ కార్యక్రమాలను తిలగించేందుకు మండలంలో కొమరోలు, గోపానిపల్లె గ్రామాలతో పాటు నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి రావడంతో వేడుకలు వైభవంగా ఘనంగా జరిగాయి. కాగా గ్రామ దేవతలైన పోలేరమ్మ తల్లి అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టల అనంతరం 16 రోజైన ఈనెల 19 తేదీ ఆదివారం గ్రామదేవతలకు 16వ రోజు వేడుకలను కొమరోలు, గోపాన్ని పల్లి గ్రామాలకు చెందిన భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా మహిళలు బోనాలతో భారీ సంఖ్యలో తరలివెళ్లి గ్రామదేవతలకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి, సమృద్ధిగా పంటలు పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో గ్రామ దేవతల కరుణాకటాక్షాలతో జీవించాలని కోరుతూ భక్తులు గ్రామ దేవతలను ప్రార్థించారు. కొమరోలు గోపాన్నిపల్లె గ్రామాల చెందిన మహిళలు బోనాలతో వీధులలో పర్యటించటంతో వీధులు కళకళలాడి కొత్త కళను సంతరించుకున్నాయి. ఇక ఆలయాలు భక్తులతో నుండి కోలాహల వాతావరణం ఏర్పడింది.

## పట్టు పురుగుల పెంపక కేంద్రాన్ని సందర్శించిన కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**
గిద్దలూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్టు పురుగుల పెంపక కేంద్రాన్ని ఆదివారం కదిరి బాబురావు ఉద్యాన కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా సాంకేతిక సహాయకుడు శ్రీ సుబ్బారావు మల్బరీ పెంపకం, నర్సరీ, మొక్కల సంరక్షణ అంశాలు, మల్బరీ రకాలు, పట్టు పురుగుల పెంపకంలో ఉపయోగించే పనిముట్లు మరియు పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ స్టేఫి, భరత్ కుమార్, తదితరులు ఉన్నారు.

## నీచ్ అగ్రికల్చరల్ ఆర్గనైజింగ్ ఫార్మా లిమిటెడ్ చైర్మన్ హరి శరన్ దేవగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 19**
సత్యసాయి జిల్లా పుట్టపర్తి పర్యటనలో భాగంగా నీచ్ అగ్రికల్చరల్ ఆర్గనైజింగ్ ఫార్మా లిమిటెడ్ చైర్మన్, ఢిల్లీ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హరి శరన్ దేవగన్‌ను గిద్దలూరు భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, భారతీయ జనతా పార్టీ మైనార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ ఖాదర్ వలీ (షఫీ) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలు, పార్టీ బలోపేతం తదితర విషయాలపై వారు చర్చించారు. హరి శరన్ దేవగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆన్ లైన్ ఆకర్షణ

**-గ్రామాలకు పాకిన డిజిటల్ మార్కెటింగ్**

**-ఆఫర్ల వైపు మొగ్గు చూపుతున్న కస్టమర్లు**

**-గల్లీ నుండి ఢిల్లీ వరకు ఆన్ లైన్ వ్యాపారాలే**

**-సొమ్ము చేసుకుంటున్న కంపెనీలు**




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూలై 19**

ఒకప్పుడు ఏ వస్తువు కొనాలన్నా షాపులకు వెళ్ళి ఒకటికి పది సార్లు ఆలోచించి,వస్తువు నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసేవాళ్ళు.కానీ నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో ఎక్కడ చూసినా,ఎవరి నోట విన్నా వినపడే మాట ఎక్కడ కొన్నావు అంటే ఆన్ లైన్ లో ఆఫర్ లో ఆర్డర్ పెట్టాను అని మాటే వినపడుతుంది. సరే ఆన్ లైన్ వ్యాపారం గాని, ఆన్ లైన్ ఆర్డర్ లు గాని ఎక్కడో హైదరాబాద్, విజయవాడ లాంటి పెద్ద నగరాల్లో చూసేవాళ్ళం.కానీ ఇప్పుడు ఆన్ లైన్ వ్యాపారం మారుమూల పల్లె కు సైతం పాకింది అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరి చేతిలో చరవాణి అదే సెల్ ఫోన్ ఉంది కదా...ఇప్పుడు ఏ వస్తువు కొనాలన్నా ముందుగా ఆన్ లైన్ లో ధర లు చూసి కొందరూ, మరికొందరూ షాప్ వరకు వెళ్ళే అవసరం ఏమి ఉంది అంటూ అమెజాన్, ఫ్లిఅప్ కార్ట్ లలో ఆర్డర్ పెట్టి-,నచ్చితే ఉంచడం లేదంటే తిరిగి పంపడం చేస్తున్నారు.అసలు ఈ ఆన్ లైన్ అని పిలవబడే డిజిటల్ మార్కెటింగ్ గురించి తెలుసుకుందాం. డిజిటల్ మార్కెటింగ్ ఎందుకు అవసరం? ఇది ఆధునికత యుగం, ఈ ఆధునిక కాలంలో ప్రతిదీ ఆధునీకరించబడింది. ఈ క్రమంలో ప్రతిచోటా ప్రబలంగా ఉన్న ఈ ఆధునికతలో ఇంటర్నెట్ కూడాఒక భాగం. డిజిటల్ మార్కెటింగ్ ఇంటర్నెట్ ద్వారాపనిచేయగలదు.ప్రతి వ్యక్తి ఇంటర్నెట్ కనెక్ట్ అయ్యారు. వారు దానిని ప్రతి ప్రదేశంలో సులభంగా ఉపయోగించవచ్చు. మీరు ఎవరినైనా కలవమని అడిగితే, నాకు సమయం లేదని వారు చెబుతారు, కాని సోషల్ సైట్లో, మీతో మాట్లాడటానికి వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ విషయాలన్నీ చూస్తే, ఈ యుగంలో డిజిటల్ మార్కెటింగ్ తన స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రజలు తమ సౌలభ్యం ప్రకారం తమ అభిమాన,అవసరమైన వస్తువులను ఇంటర్నెట్ ద్వారా సులభంగా పొందవచ్చు. ఇప్పుడు ప్రజలు మార్కెట్కు వెళ్లడం మానేసారు అటువంటి పరిస్థితిలో, డిజిటల్ మార్కెటింగ్ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారు. డిజిటల్ మార్కెటింగ్ ఒకే రకమైన వివిధ రకాలను తక్కువ వ్యవధిలో చూపించగలదు. వినియోగదారులు తమకు నచ్చిన వాటిని త్వరగా కొనవచ్చు. దీని ద్వారా, వినియోగదారుడు వస్తువులను ఆస్వాదించడానికి మార్కెట్ కి వెళ్లి రావడానికి సమయం ఆదా అవుతుంది. ప్రస్తుత ఉద్రిక్తతలో ఇది అవసరమైంది. వ్యాపారి కూడా వాణిజ్యంలో సహాయం పొందుతున్నాడు. అతను తక్కువ వ్యవధిలో ఎక్కువ మందితో కనెక్ట్ అవ్వగలడు తన ఉత్పత్తి యొక్క లక్షణాలను వినియోగదారునికి తెలుపుతాడు. ప్రస్తుత కాలంలో డిజిటల్ మార్కెటింగ్ డిమాండ్ ?మార్పు అనేది జీవిత నియమం, ఇది అందరికీ తెలుసు. మొదటిసారి నేటి జీవితంలో ఈ రోజు ఇంటర్నెట్ యుగం ఎంత మారిపోయింది. అన్ని వర్ణాల ప్రజలు ఈ రోజు ఇంటర్నెట్ అలవాటు పడ్డారు. వీటన్నిటి కారణంగా ప్రజలందరినీ ఒకేచోట సేకరించడం చాలా సులభం, ఇది మొదటిసారి సాధ్యంకాలేదు. ఇంటర్నెట్ ద్వారా వ్యాపారవేత్తలు కస్టమర్ల కనెక్షన్ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. అసలు డిజిటల్ మార్కెటింగ్ ఎన్ని రకాలు1. సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్....ఇది మీ వెబ్సైట్ను సెర్చ్ ఇంజన్ ఫలితాల ఎగువన ఉంచేసాంకేతిక మాధ్యమం, ఇది సందర్శకుల సంఖ్యను పెంచుతుంది.2. సోషల్ మీడియాసోషల్ మీడియా ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, లింక్డ్ ఇన్వంటి అనేక వెబ్సైట్లతో రూపొందించబడింది. సోషల్మీడియా ద్వారా, ఒక వ్యక్తి తన అభిప్రాయాలను వేలాది మంది ప్రజల ముందు వ్యక్తపరచవచ్చు.3. ఇమెయిల్ మార్కెటింగ్ ఇ- గ్ ఇ-మెయిల్ మార్కెటింగ్ అంటే మీ ఉత్పత్తులను ఏ కంపెనీకి ఇ మెయిల్ ద్వారా పంపించడం. ప్రతి కంపెనీకి ప్రతి విధంగా ఇమెయిల్ మార్కెటింగ్ చాలా అవసరం, ఎందుకంటే ఏ కంపెనీ అయినా వినియోగదారులకు సకాలంలో కొత్త ఆఫర్లు డిస్కౌంట్లను ఇస్తుంది, దీని కోసం ఇమెయిల్ మార్కెటింగ్ ఒక సులభమైన మార్గం. 4. యూట్యూబ్ ఛానల్ సోషల్ మీడియా అనేది ఒక మాధ్యమం, దీనిలో వ్యాపారులు తమ ఉత్పత్తుల గురించి ప్రజలకు నేరుగా తెలియ జేయవచ్చు. ఎక్కువ జనాభా అనుసరించే ప్లాట్ ఫాం యూ ట్యూబ్.. 5. అఫిలియేట్ మార్కెటింగ్గా బ్లైట్, బ్లాగ్ లేదా లింక్ ద్వారా ప్రకటనల ఉత్పత్తుల ద్వారాసంపాదించే పారితోషికాన్ని అంటారు. ఒక ప్రోడక్ట్ ఓర సర్వీస్ మీ ద్వారా కొనుగోలు చేస్తే ఒక కస్టమర్ ఆ లింక్ను నొక్కడం ద్వారా ఉత్పత్తిని కొనుగోలు చేసినప్పుడు, మీకు కమిషన్ వస్తుంది. 6. మీరు చూడటానికి చెల్లించాల్సిన ప్రకటనను పే క్లిక్ అడ్వర్టైజింగ్అంటారు. డబ్బును క్లిక్ చేసిన వెంటనే తీసివేయబడుతుందనిదానిపేరుతోతెలుసుకుంటున్నారు. ఈ ప్రకటనలు సెర్చ్ ఇంజిన్ మధ్యలో వస్తూ ఉంటాయి.

ఈప్రకటనలను ఎవరైనా చూస్తే, అప్పుడు డబ్బు తీసివేయబడుతుంది. ఇది ఒక రకమైన డిజిటల్ మార్కెటింగ్. 7. ఆ మార్కెటింగ్: ప్రజలను చేరుకోవడానికి వారి ఉత్పత్తినిప్రోత్సహించడానికి ఇంటర్నెట్లో విభిన్న అనువర్తనాలను తయారు చేయడం ఆ మార్కెటింగ్ అంటారు. 8. గూగుల్ అనలిటిక్స్ గూగుల్ అనలిటిక్స్ అనేది మనకిమన వెబ్సైటు డేటా ని మానిటర్, ఎఎ), ట్రాక్, రిపోర్ట్ చేయడానికి ఉపయోగ పడుతుంది. ఇందులో మనం రియల్ చూడచ్చు అలానేవాళ్ళు అక్కడ నుండి మన వెబ్సైటు చూస్తున్నారు అలానే ఏపేజీ లో ఉన్నారు ప్రతిదీ మనం ట్రాక్ చేయచ్చు9. కంటెంట్ మార్కెటింగ్ కంటెంట్టి మార్కెటింగ్ అనేది డిజిటల్ మార్కెటింగ్ లో ఒమోడెల్ అనమాట. కంటెంట్ అనేది వెబ్సైటు కి కానీ ప్రోడక్ట్ కికానీ సర్వీస్ కి కానీ చాల ముఖ్యం. కంటెంట్ మనం అంతమంచిగా రాస్తే మన కస్టమర్స్ అంత మంచిగా కనెక్ట్ అవుతారు.. ఇలా డిజిటల్ మార్కెటింగ్ ను ప్రజలు అలవాటు పడి ఆన్లైన్ లో ఏ కంపెనీ లు ఆఫర్ లు ఇస్తున్నాయి అని వెతికి వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.అయితే మార్కెట్ వ్యాపారులు మాత్రం ఆన్లైన్ లో మోసాలు జరగడానికి ఆస్కారం ఉంది అని, అందులోనూ నాణ్యత లేని వస్తువులు తక్కువ ధరకు ఇస్తారని,అదే మేము అయితే గ్యారంటీ తో పాటు భరోసా ఇస్తాం అని తెలుపుతున్నారు.ఏది ఏమైనా ఆన్లైన్ మార్కెటింగ్ వచ్చాక మార్కెట్ వ్యాపారం తగ్గింది అనే చెప్పాలి.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం





**పొదిలి, పెన్ పవర్, జూలై 19**

రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి నుండి విజయవాడకు టమాటాల లోడుతో వెళ్తున్న బొలోరో వాహనం తెల్లవారుజామున ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వాహనాన్ని నడుపుతున్న షేక్ హర్షద్ వలి అనే 25 ఏళ్ల యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వేగంగా వెళుతూ వాహనాన్ని ఒక చెట్టుకు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న పొదిలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సంఘటనపై పొదిలి ఎస్ ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# అంకమ్మ తల్లి తిరుణాల కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం చుండి గ్రామం నందు గ్రామదేవత అంకాలమ్మ తిరుణాల సందర్భంగా కామినేని వీరాంజనేయులు (బెంగళూరు) ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కంట కోటయ్య, కామినేని వెంకటేశ్వర్లు, కామినేని వీరాంజనేయులు, గంధం రత్నం రాజు గిన్నెల హర్ష, తిరుమల శెట్టి వెంకట్రావు, కామినేని మాధవ విలేకరులు బండి రమేష్ , అరియరం ఏడుకొండలు ఇతరులు పాల్గొన్నారు.



# చరితార్థుడు ముద్రగడ పద్మనాభం

## - ముద్రగడ పద్మనాభం స్మృతికి కాపు నేతల ఘన నివాళి

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 19**

రాజకీయ ప్రస్థానంలో యమ్.యల్.ఏ గా, మంత్రిగా, యమ్.పి గా విశిష్ట సేవలందించి, నీతి,నిజాయితీ అంటే ముద్రగడ అనేలా కీర్తిని సంపాదించి, ఒక చిన్న మాట కోసం తృణపాయంగా మంత్రి పదవి వదిలేసిన మహోన్నత వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రామ్ నగర్ లోని జిల్లా కాపు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో కాపునేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంతాప సభ నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముద్రగడ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. సంతాప సభలో వక్తలు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి తన ఆస్తులు పోగొట్టుకున్న వ్యక్తి, కాపుజాతి కోసం రాజకీయాలను పక్కన పెట్టారని పేర్కొన్నారు. కాపు రిజర్వేషన్స్ కోసం, కాపుల ఐక్యత కోసం ఉద్యమం చేస్తే,కాపు కార్పొరేషన్ ఏర్పడి,విదేశీ విద్య,1లక్ష, 2లక్షల లోన్లు చాలా మంది పేద కాపులు లబ్ధి పొందారని తెలిపారు. కాపుజాతి కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ కుమార్, ఒంగోలు మునిసిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు,



ఒంగోలు ఏ.ఎం.సి మాజీ ఛైర్మన్ అయినా బత్తిన ఘనశ్యామ్, తోట రామస్వామి, చిట్టెం వెంకటేశ్వర్లు, నరహరి సాంబయ్య, జేష్ఠ ప్రసాద్, ఉమ్మిడిశెట్టి శ్రీనివాస రావు, నారపుశెట్టి రామమోహన్, నరహరి దుష్యంత్, సుంకర సాయిబాబా,పసుపులేటి శ్రీనివాసరావు,కొల్లా హనుమంతరావు, శెట్టి పాపారావు,వల్లంశెట్టి హనుమంతరావు,వాసాని అంకబాబు, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, పేస్ రాంబాబు,సూరినేని పోలెరయ్య,ఆరిగ మల్లికార్జునరావు, కామిరియాల వెంకటేశ్వర్లు, ఉంగరాల వెంకటేశ్వర్లు, వల్లంశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తర్లుపాడులో మద్యం మాఫియా దందా..!

## క్వార్టర్‌పై రూ.20 అదనపు వసూళ్లు - అబ్కారీ శాఖకు కనిపించడంలేదా?

## వరుస కథనాలు వెలువడినా చర్యలు శూన్యం - ప్రజలను దోచుకుంటున్న మద్యం దుకాణాలు




**పెన్ పవర్-- తర్లుపాడు జులై 19**

తర్లుపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకు విరుద్ధంగా ప్రతి క్వార్టర్ బాటిల్‌పై రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది మద్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఈ అక్రమ వసూళ్ల ద్వారా భారీ మొత్తంలో డబ్బు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం బాటిళ్లపై స్పష్టంగా ఎమ్మార్పీ ధరలు ముద్రించి ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా అధిక ధరలకు విక్రయించడం నిత్యకృత్యంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అదనపు ధర చెల్లించలేమని ప్రశ్నించిన వారితో దుకాణ సిబ్బంది నిర్లక్ష్యంగా, కొన్నిసార్లు దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వినియోగదారులు తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధర చెల్లించి మద్యం కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై గతంలో పలు వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ, “తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చిన అబ్కారీ శాఖ అధికారులు ఆ తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులు, వార్తా కథనాలు వచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, తర్లుపాడులో మాత్రం ఆ నిబంధనలు బేఖాతరు అవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మద్యం దుకాణాల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అబ్కారీ అధికారులు స్పందించి తర్లుపాడు మద్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వినియోగదారుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్ముపై కూడా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# IIIT మెరిసిన స్పందన విద్యార్థినులు రెండు సీట్లు కైవసం




**గిద్దలూరు పెన్ పవర్ , జూలై 19**

రాచర్లలోని స్పందన విద్యాసంస్థల విద్యార్థినులు కాకర్ల రెహానా , సగినాల ప్రణవిలు ప్రతిష్టాత్మక IIITలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు కె.రెహానా నూజివీడు క్యాంపస్లో , యస్.ప్రణవి ఒంగోలు క్యాంపస్లో ఐఐఐటి అడ్మిషన్లకు ప్రవేశం పొందారు. ఒకే విద్యాసంస్థకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఐఐఐటీలో సీట్లు సాధించడం స్పందన విద్యాసంస్థల విద్యాప్రమాణాలు, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా స్పందన విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. వారి విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, “ విద్యార్థుల లక్ష్యసాధనే మా ధ్యేయం. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, నిరంతర మార్గదర్శకత్వంతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు మా సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# 260మందికి వైద్య పరీక్షలు



**సంతమాగులూరు, పెన్ పవర్, జులై 19**

సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామంలో కుమ్మెత మల్లారెడ్డి 18 వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ఏషియన్ హాస్పిటల్ వైద్యులు 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వంశీ నాద్ రెడ్డీ ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. వైద్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు చేవూరు వాసిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్ట వారి పాలెం మాజీ సర్పంచ్ గురు బ్రహ్మ యాదవ్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు చల్లా కోటేశ్వరావు, గడ్డం సుబ్బారెడ్డి ఏ ఆర్ కె ఫుడ్ అధినేత కొమ్మ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పాత మాగులూరు గ్రామంలో కుమ్మెత మల్లారెడ్డి 18 వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ఏషియన్ హాస్పిటల్ వైద్యులు 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వంశీ నాద్ రెడ్డీ ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు చేవూరు వాసిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్టావారిపాలెం మాజీ సర్పంచ్ గురు బ్రహ్మ యాదవ్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు చల్లా కోటేశ్వరావు, గడ్డం సుబ్బారెడ్డి ఏ ఆర్ కె ఫుడ్ అధినేత కొమ్మ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బూరి రమేష్ ను కలిసిన కార్ల యూనియన్ సభ్యులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురంలో కార్ల స్టాండ్ల నిర్వహణకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కార్ల యూనియన్ నాయకులు ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ ను కలిశారు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం కార్లు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో డ్రైవర్లు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఐ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక కార్ స్టాండ్కు స్థలం కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని బొబ్బూరి రమేష్ ను కోరారు. ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి స్థలాన్ని పరిశీలిస్తానని తెలిపారు.




# గ్రామ దేవతల 16వ రోజు బోనాల పండుగ వేడుకలకు హాజరైన మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు

### గోపాన్ని పల్లి గ్రామానికి చెందిన చెదుళ్ల వెంకటరమణారెడ్డి,చెదుళ్ల శ్రీనివాసరెడ్డి,వీరం రెడ్డి మోహన్ రెడ్డిల ఆహ్వానాల మేరకు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తదితర వైసీపీ నేతలు కార్యకర్తలు

**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

కొమరోలు మండలం గోపాని పల్లెలో ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించిన గ్రామ దేవతల 16వ రోజు బోనాల పండుగ వేడుకలకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తదితర వైసిపి నేతలు కార్యకర్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గోపానిపల్లె గ్రామ సమీపంలోని శివాలయం సమీపంలో గత నెలలో గ్రామ దేవత అయిన పోలేరమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్సవం, పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆ వేడుకల ముగింపు సందర్భంగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ళ వెంగయ్య చౌదరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని,ఎన్ తిరుపతి రాజు, జాజం వెంకటరమణ,సారే సుజాత, వైసిపి నేతలు సారే జనార్దన్ నాయుడు,చెదుల్ల వెంకటరమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి,బంగారు విశ్వరూపం,గోల్కొండ చాంద్ బాషా, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ సత్తార్, పుల్లాడిపల్లి మాజీ సర్పంచ్ వైజా నారాయణరెడ్డి, ఉలాపు రామచంద్రుడు పలువురు మాజీ సర్పంచులు, వైసీపీ నేతలు కార్యకర్తలు ముఖ్య అతిథులుగా హాజరై పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి పోలేరమ్మ తల్లి



కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. అదే రోజున గోపానపల్లి గ్రామం వెలుపల అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు కూడా ఘనంగా జరిగాయి. పోలేరమ్మ తల్లి,అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం 16వ రోజునైన ఆదివారం బోనాల పండుగ కొమరోలు, గోపానిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఆ సందర్భంగా రెండు గ్రామాలలో ఇంటింటా పండుగ వాతావరణం లో కార్యక్రమాలు జరిగాయి. రెండు గ్రామాల మహిళలు బోనాలతో తరలివెళ్లి గ్రామదేవతలకు బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. 16వ రోజు బోనాల పండుగ వేడుకలకు హాజరు కావలసిందిగా గోపానిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వీరం రెడ్డి మోహన్ రెడ్డి, చెదుళ్ల వెంకటరమణారెడ్డి, చదుళ్ళశ్రీనివాసరెడ్డి,మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు తదితర వైసిపి నేతలను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఆదివారం గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు తదితర కొమరోలు మండలానికి చెందిన వైసిపి నేతలలు హాజరై వీరం రెడ్డి మోహన్ రెడ్డి,చెదుల్ల వెంకటరమణారెడ్డి, శ్రీనివాసరెడ్డిల ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆ సందర్భంగా అన్న రాంబాబు తదితర వైసిపి నేతలను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. గ్రామదేవతులైన పోలేరమ్మ తల్లి అంకాలమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు తదితర నేతలు ఆకాంక్షించారు. ఆ సందర్భంగా కొమరోలు మండలానికి చెందిన వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కెనరా బ్యాంక్ జాతీయకరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అధికారులు







**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 19**

కెనరా బ్యాంక్ సిండికేట్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 58 వ బ్యాంక్ నేషనలైజేషన్ డే సందర్భంగా ఆదివారం రూడ్ సెట్ సంస్థ ఒంగోలు ఆవరణలో.. డాక్టర్ చలమయ్య గుప్తాస్ ఎలిగేన్స్ భాగ్యనగర్ నాలుగో లైన్ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ బి. రాఘవేందర్ 50 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి రమేష్ , రూట్ సెట్ సంస్థ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వై ప్రసాద్, సి బి ఎస్ పి ఆర్ ఎ పాల్గొన్నారు.

## ఉచిత చర్మవాది వైద్య శిబిరానికి భారీ స్పందన

**శిబిరమును ప్రారంభించిన ఎస్సై వెంకటేశ్వర్‌రెడ్డి**





**సిఎస్ పురం,పెన్ పవర్ జూలై 19**

మండల కేంద్రమైన సిఎస్ పురం లోని బెల్లంకొండ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ ఏడుకొండలు, అపర్ణ , లు సుమారు 300 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి రోగులకు పలు సూచనలు ఇచ్చారు ముందుగా ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఉచిత చర్మవ్యాధి వైద్య శిబిరం అరివేముల గ్రామానికి చెందిన సన్నపరెడ్డి మాధవరెడ్డి (గుంటూరు మెడికల్ ఏజెన్సీస్)ఆధ్వర్యంలో సుమారు 3 లక్షల రూపాయల విలువ చేసే మందులను రోగులకు ఉచితంగా అందజేశారు దాత మాధవరెడ్డిని అరివేముల గ్రామస్తులు బంధు వర్గీయులు సహచరులు అభినందనలు తెలిపారు.

## నేటితో ఏ ఈ ఈ నోటిఫికేషన్ దరఖాస్తుల గడువు ముగింపు

**- ఏ పి సి పి డి సి ఎల్ సి ఎం డి పి పుల్లా రెడ్డి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 19**



విద్యుత్ శాఖలో విడుదలైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) నోటిఫికేషన్‌కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు జూలై 20 సోమవారం రాత్రి 11:59 గంటలకు ముగియనున్నట్లు ఏ పి సి పి డి సి ఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి ఇంకా దరఖాస్తు చేయని అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా, గడువు ముగిసేలోపు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించి, అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోపు దరఖాస్తు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**నాగిశెట్టి చిన్న మాలకొండయ్య**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి వి బైలు మాజీ సర్పంచ్ నాగిశెట్టి చినమాల కొండయ్య తెలిపారు ఆదివారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గ్రామంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాలను పరిశీలించారు వర్షాలు లేకపోవడం వల్ల బోర్లలో నీరు అడుగంటి పోవడం వల్ల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు రెండు బోర్లు వేసి పైపులైన్ల ద్వారా నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మోహన్ గ్రామంలో పలు బజార్లలో పర్యటించి నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు జేజిఎం ద్వారా 90 లక్షల రూపాయలు తో ఇంటింటికి కులాయిల ద్వారా నీరు అందించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే ప్రపోజల్స్ పంపినట్లు ఆయన తెలిపారు అనంతరం గ్రామానికి నీటినందించే మంచినీటి బావిని పరిశీలించారు ప్రతిరోజు బావిలో క్లోరినేషన్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ దేవి శెట్టి నారాయణ వైస్ చైర్మన్ సారే గోపి గ్రామస్తులు బాల చెంచయ్య జమకాల చిన్న సుబ్బయ్య గండు లక్ష్మణ పగిడి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల కరుణాకటాక్షాలు ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలి

**గ్రామదేవతల 16వ రోజు వేడుకలకు హాజరైన**

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నేతలు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 19**

గ్రామదేవతులైన అంకాలమ్మ తల్లి,పోలేరమ్మ తల్లి కరుణాకటాక్షాలు గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆకాంక్షించారు. కొమరోలు మండలం గోపానిపల్లె లోని శివాలయం సమీపంలో గత నెలలో పోలేరమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు, పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, అలాగే ఆ గ్రామం వెలుపల అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు నూతన ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలు ముగిసిన 16వ రోజున గ్రామ దేవతలకు వేడుకలు నిర్వహించే సాంప్రదాయయం లో భాగంగా ఈనెల 19 ఆదివారం కొమరోలు గోపాలపల్లి గ్రామాలలో 16వ రోజు వేడుకలు అత్యంత వైభవంగా ఇంటింటా పండుగ వాతావరణం లో జరిగాయి. ఆ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన మహిళలు బోనాల తో తరలివెళ్లి గ్రామ దేవతలకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించారు.ఆ సందర్భంగా వేడుకలకు హాజరు కావలసిందిగా గోపాన్ని పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు స్వర్గీయ వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య,, వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా,బిజ్జాల తిరుమలరెడ్డి,గజ్జలకొండ నారాయణ తదితర నేతలను కార్యకర్తలను తమ స్వగృహానికి ఆహ్వానించారు. వారి విన్నపం మేరకు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తో పాటు పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు గ్రామదేవతల 16వ రోజువేడుకలకు ఆదివారం హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలైన అంకాలమ్మ తల్లి పోలేరమ్మ తల్లిలా విగ్రహ ప్రతిష్టలు నూతన ఆలయాల ఏర్పాటు చేయటం అభినందనీయమని,గ్రామ దేవతల కరుణాకటాక్షాలు గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఆ సందర్భంగా శాసనసభ్యులు అశోక్ రెడ్డి తదితర నేతలకు గోపాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నేతలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు రక్షణ కరువు

**డి బి హెచ్ పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టిముక్కల సుజాత ఆరోపణ**

**దొనకొండ జులై 19 పెన్ పవర్**

స్థానిక మండల కేంద్రంలో ఆదివారం దళిత బహుజనల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు గొట్టేముక్కల సుజాత విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే మహిళా ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని చీకటి పడితే ఒక్కరే విధులు నిర్వహించాలంటే భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇటీవల ఓ ఉద్యోగి రాత్రి విధులు నిర్వహిస్తూ ఉండగా అర్ధరాత్రి మందు బాబులు ఆరోగ్య కేంద్రంలోకి వెళ్లి మంచినీరు ఇవ్వాలంటూ ఉద్యోగిని ఇబ్బంది పెట్టారంటూ తెలిపినట్లు మీడియాకు వివరించారు.రాత్రి పూట మహిళలు ఒంటరిగా విధులు నిర్వహించాలంటే భయాందోళనలకు గురవుతున్నారని తక్షణమే ఉన్నతాధికారులు సమస్యపై స్పందించి సమస్య పరిష్కరించడంతో పాటు ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు ఉన్నతాధికారులు వీక్లీ ఆఫ్ లు కూడా ఇవ్వట్లేదని వీక్లీ ఆఫ్ లు కూడా ఇప్పించాలని అధికారులను సుజాత డిమాండ్ చేశారు. ఇలా చేయని పక్షంలో ధర్నాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఓ ఉద్యోగికి 23 రోజు నుండి వీక్లీ ఆపులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ని వీక్లీ ఆఫ్ ఇవ్వాలని కోరితే ఓవర్ డ్యూటీ చేయాలని లేకపోతే నీకు జీతాలు




ఇవ్వకుండా చేస్తానని బెదిరించారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నైట్ వాచ్మెన్ నియమించి ప్రాథమికంగా విచారణ జరిపించాలని ఆమె కోరారు. డాక్టర్ ప్రశాంత్ కుమార్ ని వివరణ కోరగా సిబ్బంది కొరత ఏర్పడిందని ఈ విషయంలో ఉన్నత అధికారులకు తెలియపరుస్తారని తెలిపారు.

## ఎస్టీ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

మండలంలోని పుల్లగూరపల్లి పంచాయతీ పరిధిలోని గుంతచెన్నంపల్లి ఎస్టీ కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించేందుకు కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆదివారం "సామాజిక శంఖారావం" కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో పలువురు యానాది కుటుంబాలకు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ స్తంభాలు, రహదారులు, వీధిలైట్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో లేవని తెలిపారు. రెండు చేతిపంపులు చెడిపోవడంతో తీవ్రమైన మంచినీటి సమస్య నెలకొందని, వాటిని వెంటనే మరమ్మతు చేయాలని కోరారు. సైడ్ కాలువలు లేక మురుగునీరు మంచినీటిలో కలుస్తుండటంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.ఎస్టీ కాలనీ ప్రజలకు ప్రత్యేకంగా స్మశానవాటిక స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని, ఎలిమెంటరీ పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఒకే ఉపాధ్యాయుడు పనిచేస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. పుల్లగూరపల్లి ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్య ఉందని, ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడంలేదని పేర్కొన్నారు వీధిలైట్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై పెరిగిన చిల్లచెట్లను తొలగించి ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఊషా రాజ్యలక్ష్మి, బక్క జేసురత్నం, బక్క ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండలో బాప్టిస్ట్ భూముల పరిరక్షణకు శాంతియుత ర్యాలీ





**దొనకొండ జులై 19 పెన్ పవర్**

మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో బాప్టిస్ట్ క్రైస్తవ ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ ఆదివారం బాప్టిస్ట్ సంఘ సభ్యులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆరాధన అనంతరం ఏ బీ ఎం బేతేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నుంచి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోని బాప్టిస్ట్ భూముల వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, బాప్టిస్ట్ స్థలాలను అమ్మడం, కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ అంశంపై గౌరవ మద్రాస్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ సిఓ ఎన్టిఈఎంపిటి ఓఎఫ్ కోర్ట్ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. న్యాయపరమైన ప్రక్రియ ద్వారా త్వరలోనే ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, దళారుల మాయమాటలను నమ్మి ఎవరూ ఈ భూములను కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసే వారి కష్టార్జిత ధనం నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎం.డి. సుధాకర్, కార్యదర్శి ఎన్. సుధీర్, ఆదిమూలపు ప్రభుదాసు ఎం.ఏ. కిరణ్ బాబు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామాయిపల్లి పోలేరమ్మను దర్శించుకున్న కొట్టే శ్రీనివాసులు అండ్ సన్స్




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన కొట్టే శ్రీనివాసులు (మేస్త్రి) అండ్ సన్స్ కుటుంబ సభ్యులు మొక్కుబడి సందర్భంగా ఆదివారం జరుగుమల్లి మండలంలోని కామాయిపల్లి గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శీలంవారిపల్లి గ్రామం నుంచి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులను యాత్రకు తీసుకెళ్లారు. ఆలయంలో సామూహికంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ప్రసాదాలు స్వీకరించారు అనంతరం యాత్రకు వచ్చిన గ్రామస్తులకు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా కొట్టే శ్రీనివాసులు మాట్లాడుతూ కామాయిపల్లి పోలేరమ్మ అమ్మవారు ఎంతో మహిమాన్వితమైన గ్రామదేవత అని, భక్తులు కోరుకున్న కోరికలను నెరవేర్చే తల్లిగా ప్రసిద్ధి చెందిన అమ్మవారని అన్నారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని, ఈసారి కూడా మొక్కుబడి తీర్చుకుని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కదిరి శివ, కంటే వేణు, కొట్టే వెంకటకొండయ్య (బ్రదర్స్), కొట్టే నాగప్రసాద్, శానం శివ, కదిరి మాలకొండయ్య (బ్రదర్స్), తీకెనం లక్ష్మీనారాయణ, కొట్టే వెంకటేశ్వర్లు, సిద్ధమూర్తి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శీలంవారిపల్లి నుండి ఉప్పలపాడు రహదారిపై చప్టాలో రంధ్రం

### వాహనదారుల్లో ఆందోళన



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

మండలంలోని శీలంవారిపల్లి నుంచి ఉప్పలపాడు వెళ్లే ప్రధాన రహదారిలో మలుపు వద్ద ఉన్న చప్టా మధ్యలో చిన్న రంధ్రం ఏర్పడి రంధ్రం రోజురోజుకూ విస్తరిస్తుండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు భారీ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో రంధ్రం మరింత పెద్దదై ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. ఈ రహదారి శీలంవారిపల్లి, నల్లమడుగుల, ఉప్పలపాడు, పందిళ్లపల్లి, గోరంటపల్లి, గుంత చెన్నంపల్లి, రేగులచెలక తదితర గ్రామాలను జాతీయ రహదారి–167బీతో అనుసంధానించే కీలక మార్గంగా ఉంది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, ఉద్యోగులు, వ్యాపారులు నిత్యం ఈ మార్గాన్నే ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా పీర్లమోటు దర్గా వద్ద ప్రతి శుక్రవారం జరిగే ప్రార్థనలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వాహనాల్లో వస్తుంటారు. చప్టా దెబ్బతిన్న ప్రాంతం మలుపు వద్ద ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు రంధ్రం కనిపించకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వెలుతురు సరిగా లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని చప్టా పూర్తిగా దెబ్బతినకముందే అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు

## అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు: కలెక్టర్

**అనకాపల్లి పట్టణం, పెన్ పవర్ జూలై 19**

అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. అక్రమ తవ్వకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని నదులు, వాగులు, చెరువులపై నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలను అరికట్టే చర్యలలో భాగంగా జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి 08924 225999, 08924 226599 నంబర్లకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## అసాంఘిక కార్యకలాపాలపై

# ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం

– పేకాట ఆడుతున్న స్థావరంపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు

– పదిమంది అరెస్ట్, రూ.9580/- నగదు స్వాధీనం




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 19**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈతముక్కల, మడనూరు గ్రామల శివారులో ఆదివారం సాయంత్రం సమయంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై ఖ కె. మరిది నాయుడు, వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.9580/- నగదు, 10 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో టాస్కోర్స్ పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## నారాయణ స్వామి ఆలయంలో

# భక్తులు విశేష పూజలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 19**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ శాస్త్రోక్తంగా అభిషేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన గోపూజ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఆవరణలోని గోశాలలో గోవును అలంకరించి మేళతాళాల నడుమ వేదమంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. గోమాతను లక్ష్మీ స్వరూపిణిగా భావిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. తదుపరి స్వామివారికి సమర్పించనున్న మహా నైవేద్యాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అర్చకులు గోత్రనామాలతో మంత్రోచ్చారణలతో భక్తులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ సిబ్బంది. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## కూటమి కుతంత్రానికి బలైన మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్




**పెందుర్తి పెన్ పవర్ జూలై 19**

విశాఖ నడిబొడ్డున ఉన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డిఅదీప్ రాజ్ సొంత భవనాన్ని కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గపు చర్య అని వైఎస్సార్ అనకాపల్లి జిల్లా బొడ్డేటి ప్రసాద్, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ రాంపురం అదివారం స్వగ్రామంలో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజును పరామర్శించారుఈసందర్భంగా రాష్ట్రంలో రాక్షస పాలన మొదలైందని త్వరలోనే వీటికి ముగింపు ఉంటుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జగనన్న వచ్చాక వీరందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ అన్నారు. వారితో పాటు సీనియర్ నాయకులు బైలపూడి భగవాన్ జయరామ్, పార్టీ ఎస్ఇ సి సభ్యులు కోడిగుడ్ల దేవి సాంబ, కోటాన రాము, పాలిశెట్టి సురేష్ రాజ్, సబ్బవరం మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు, అవగడ్డ శ్రీనివాస్,బొడ్డు ప్రకాశ్, మువ్వల శ్రీను తదితరులు ఉన్నారు.

## శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నా ఆదాయపు పన్ను శాఖ రెండు తెలుగు రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్



**విశాఖపట్నం (సింహాచలం) పెన్ పవర్ జూలై 19**

ఆదాయపు పన్ను శాఖ రెండు తెలుగు రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బట్టి ఐఆర్ఎస్,హైదరాబాద్ ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ సునీత బిల్లా, ఐఆర్ఎస్ లు ఆదివారం ఉదయం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆనంతరం ఆలయ సాంప్రదాయ బద్దంగా దంపతులు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మర్యాదపూర్వకంగా దేవస్థానం ఈవో జె.వెంకట్రావు వారితో బేడ ప్రదర్శన చేయించారు.

## గోపాలకృష్ణాలయంలో అంగరంగ వైభవంగా జగన్నాథ ఉత్సవాలు

### నృసింహావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



**పెందుర్తి, పెన్ పవర్ జూలై 19**

95వ వార్డు చింతల అగ్రహారం కాలనీ గోపాలకృష్ణాలయం లో ఆదివారం జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాలు సందర్భంగా విజయనగరం జిల్లా మంగళపాలెం గ్రామానికి చెందిన అయితంశెట్టి కుటుంబ సభ్యుల గరిడి సేవ బృందం చే నృసింహ చరిత్ర పై గానాలాపన,తోడపు ఎద్దు తో భజన ఆద్యంతం భక్త రంజకంగా సాగింది. అంతకు ముందు నృసింహ అవతారం లో జగన్నాథ స్వామి కి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో చివరి వన్డే.. చివరి నిమిషంలో భారత జట్టులో భారీగా మార్పులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో జరగబోయే మూడో అలాగే సిరీస్ నిర్ణయాత్మక వన్డే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టులో ఒక కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఎడమచేతి వాటం స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్ష్ దూబే ను జట్టులోకి చేర్చినట్లు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు అధికారికంగా ప్రకటించింది.

**సుందర్‌కు హ్యామ్‌స్ట్రింగ్ గాయం:**

కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్‌లో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురయ్యాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమయ్యాడు. బీసీసీఐ దీనిపై స్పందిస్తూ, వాష్టింగన్ తదుపరి చికిత్స కోసం స్కాన్‌లు చేయించుకుని, నిపుణుల సలహా తీసుకోనున్నాడని తెలిపింది. అతను పూర్తిగా కోలుకోవడానికి మరో రెండు వారాల విశ్రాంతి అవసరమని వైద్య వర్గాలు పేర్కొన్నాయి.

**అంతర్జాతీయ వేదికపై హర్ష్ దూబే ప్రదర్శన:**

యువ ఆల్‌రౌండర్ హర్ష్ దూబేకు ఇంగ్లాండ్ కండిషన్స్‌లో తన ప్రతిభను నిరూపించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం. జూన్ నెలలో ధర్మశాలలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా దూబే వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో 47 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి అందరినీ ఆకట్టుకున్నాడు. ఇటీవల శ్రీలంకలో జరిగిన రెడ్-బాల్ సిరీస్‌లో ఇండియా 'ఎ' విజయం సాధించడంలోనూ దూబే కీలక పాత్ర పోషించాడు. అక్కడ 4 వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో 30, 29 పరుగులతో రాణించాడు. ప్రస్తుతం వన్డే జట్టులోని స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లతో దూబే జతకట్టనున్నాడు.

**లార్డ్స్ మ్యాచ్ ముగియగానే జింబాబ్వే టూర్‌కు పయనం:**

ఆదివారం లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్ ముగిసిన వెంటనే హర్ష్ దూబే నేరుగా జింబాబ్వే వెళ్లనున్నాడు. అక్కడ జూలై 23 నుంచి హరారే వేదికగా ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడు. ఈ సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లు జూలై 25, 26 తేదీలలో హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి.

**భారత్ స్క్వాడ్:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే.

## భారత్, ఇంగ్లాండ్ ప్లేయర్ల చేతులకు బ్లాక్ బ్యాండ్స్.. ఎందుకో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్ ప్రారంభానికి ముందు మైదానంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరైన వెస్టిండీస్ లెజెండ్ సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ఇటీవల కన్నుమూశారు. ఆయనకు గౌరవ సూచకంగా భారత్, ఇంగ్లాండ్ ఆటగాళ్లు తమ చేతులకు నల్లటి రిబ్బన్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు.

**నిమిషం పాటు మౌనం.. లార్డ్స్‌లో ఉద్వేగభరిత క్షణాలు:**

మ్యాచ్ ప్రారంభానికి ముందు లార్డ్స్ స్టేడియంలోని ఇరు జట్ల ప్లేయర్స్, అంపైర్లు, స్టేడియం సిబ్బంది, అభిమానులు అందరూ కలిసి సర్ గార్ఫీల్డ్ సోబర్స్ జ్ఞాపకార్థం ఒక నిమిషం పాటు మౌనం (వీఱఅబ్‌వ'ం ంఱశ్రీవఅషవ) పాటించారు. 89 ఏళ్ల వయసులో ఆయన మరణించడం క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో ఆటగాళ్లు ఆయనకు అర్పించిన నివాళి క్రికెట్ అభిమానులను కలచివేసింది.

**అంతర్జాతీయ క్రికెట్‌పై చెరగని ముద్ర:**





మాజీ వెస్టిండీస్ కెప్టెన్ అయిన సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అంతర్జాతీయ క్రికెట్‌పై వేసిన ముద్ర సామాన్యమైనది కాదు.. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాలలోనూ అద్భుతాలు సృష్టించిన ఆయన ఆటతీరు తరతరాల క్రికెటర్లకు రోల్ మోడల్‌గా నిలిచింది. క్రీడా ప్రపంచం మొత్తం ఆయన సేవలను స్మరించుకుంటున్న తరుణంలో, ఈ లార్డ్స్ వన్డే ద్వారా ఆటగాళ్లు తమ సెంటిమెంట్‌ను చాటుకున్నారు.

ఈ ఉద్వేగభరిత నివాళి అనంతరం భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య సిరీస్ నిర్ణయాత్మక పోరు ప్రారంభమైంది. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ 1--1తో సమంగా నిలిచింది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేస్తోంది. సర్ గార్ఫీల్డ్ సోబర్స్ మరణం తెచ్చిన శోకసంద్రంలోనే ఇరు జట్లు క్రీడాస్ఫూర్తితో ఈ మెగా ఫైట్‌ను మొదలుపెట్టాయి.

## చరిత్ర సృష్టించిన సింధు: జపాన్ ఓపెన్ టోర్నీ విజేతగా భారత స్టార్ షట్లర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టోక్యో: భారత స్టార్ షట్లర్ పీవీ సింధు జపాన్ ఓపెన్ టోర్నీ 2026 విజేతగా నిలిచింది. ఆదివారం (జులై 19) జరిగిన ఉమెన్స్ సింగిల్స్ ఫైనల్ పోరులో ప్రపంచ ఛాంపియన్ అకానె యమగుచిపై 21-17, 21-17 తేడాతో సింధు చారిత్రాత్మక విజయం సాధించింది. తద్వారా తన ఏడేళ్ల మేజర్ టైటిల్ నిరీక్షణకు తెరదించడంతో పాటు జపాన్ ఓపెన్ టోర్నీ టైటిల్ గెల్చుకున్న తొలి భారత మహిళా షట్లర్‌గా తెలుగు తేజం సింధు నయా చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ టోర్నీగా విజేతగా నిలిచిన పీవీ సింధుకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**వరుస సెట్లలో మట్టికరిపించిన సింధు:**

ఆదివారం (జులై 19) జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో మెరుపుల్లాంటి స్మాష్?లు, వ్యూహాత్మక డ్రాప్ షాట్‌లతో మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన యమగూచిపై సింధు పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ఆట మొదటి నుంచి ఎండింగ్ వరకు ఎక్కడా కొంచెం కూడా ఒత్తిడికి గురికాకుండా సింధు చాలా దూకుడుగా ఆట కొనసాగించింది.

సొంత గడ్డపై యమగుచిని కేవలం 50 నిమిషాల్లోనే భారత షట్లర్ మట్టికరిపించింది. యమగూచి ప్రతిఘటించే ప్రయత్నం చేసిన సింధు ఆ అవకాశం ఇవ్వలేదు. 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో భారత షట్లర్ విజయం సాధించింది. తద్వారా తొలిసారి జపాన్ ఓపెన్ టైటిల్?ను సింధు కైవసం చేసుకుంది. అంతేకాకుండా ఈ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళా షట్లర్ గా సింధు రికార్డ్ క్రియేట్ చేసింది. 2019లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలిచిన తర్వాత ఆమె గెలుచుకున్న మేజర్ టైటిల్ ఇదే. దీంతో మేజర్ టైటిల్ కోసం సింధు ఏడేళ్ల నిరీక్షణ ముగిసింది. ఈ విజయంతో యమగుచిపై తన హెడ్-టు-హెడ్ రికార్డ్?ను సింధు 16-14కు పెంచుకుంది.

## మాధురీ జైన్ జగన్ గందరగోళం లో ప్రశాంతత నెలకొంది



## టైగర్ వర్సెస్ పఠాన్: బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మల్టీస్టారర్ పూర్తిగా ఆగిపోయినట్టేనా?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ యాక్షన్ ఫ్రాంఛైజీగా వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లో భారీ సినిమాలను యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బాలీవుడ్ టాప్ సూపర్‌స్టార్స్ షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లను ఒకే స్క్రీన్‌పై పూర్తిస్థాయిలో చూపించి.. నెవ్వర్ బిఫోర్ అనిపించేలా సరికొత్త రికార్డులను సృష్టించాలని -టైగర్ వర్సెస్ పఠాన్- అనే భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. పఠాన్ గ్రాండ్ సక్సెస్ అయ్యాక వైఆర్‌ఎఫ్ ఉత్సాహం ఇది. అయితే గత కొంతకాలంగా ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో.. అసలు ఈ క్రేజీ ప్రాజెక్ట్ బడ్జెట్ సహా రకరకాల కారణాల వల్ల పూర్తిగా ఆగిపోయినట్టేనా? అనే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి.వైఆర్‌ఎఫ్ సంస్థకు ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ విషయంలో ఆది నుంచి ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూనే ఉంది. ముఖ్యంగా పఠాన్ తర్వాత షారూఖ్ అతిథిగా సల్మాన్ నటించిన టైగర్ 3 ఆశించిన విజయాన్ని సాధించలేదు. ఇటీవలి కాలంలో వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం -ఆల్ఫా- బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేక తీవ్ర పరాజయాన్ని చవిచూసింది. ఈ వరుస ఫ్లాప్‌ల వల్ల నిర్మాణ సంస్థ ప్రస్తుతం తీవ్రమైన నీరసంలో- ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బ్యాక్-టు-బ్యాక్ పడిన ఈ పంచ్‌ల వల్ల ఖాన్‌లిద్దరినీ కలిపి సినిమా చేసే సాహసం వైఆర్‌ఎఫ్ ప్రస్తుతానికి చేయలేకపోతోందని బాలీవుడ్ టాక్.ఈ సినిమా పట్టాలెక్కకపోవడానికి ప్రధాన కారణం భారీ బడ్జెట్ - స్టార్ల రెమ్యునరేషన్స్ అని విశ్లేషకులు చెబుతున్నారు. నేటి రోజుల్లో షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర స్టార్లు ఒక్కో సినిమాకు కేవలం పారితోషికంగానే దాదాపు 100 కోట్ల రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా.. సినిమా లాభాల్లో కూడా భారీగా వాటాలు తీసుకుంటున్నారు. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్ల పారితోషికాలకే భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తే..నిర్మాణ సంస్థకు మిగిలేది ఏమీ ఉండదని ఒక అంచనా. పైగా ఈ ఇద్దరు మాస్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో చూపించాలంటే కేవలం మేకింగ్ కోసమే 500 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉంటుంది. ఒకవేళ ఇంత భారీ బడ్జెట్‌తో సినిమా తీసినా.. పాన్ ఇండియా స్థాయిలో ఆశించిన మేర భారీ విజయం దక్కకపోతే ఆ పెట్టుబడిని తిరిగి రికవరీ చేయడం అంత సులువైన పని కాదు. ఇటీవలి పరాజయాల నేపథ్యంలో.. మార్కెట్ లెక్కలను బేరీజు వేసుకుంటున్న యష్ రాజ్ ఫిల్మ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఇంతటి భారీ పెట్టుబడులు పెట్టేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే -టైగర్ వర్సెస్ పఠాన్- స్క్రిప్ట్ వర్క్- బడ్జెట్ రీ-వర్క్ దశలోనే ఆగిపోయిందని.. దీనిపై ఎలాంటి కదలికలు లేవని సమాచారం. మరి వైఆర్‌ఎఫ్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను బడ్జెట్ తగ్గించి కొద్దిరోజుల తర్వాత మళ్లీ పట్టాలెక్కిస్తుందా? లేక రిస్క్ ఎందుకని శాశ్వతంగా పక్కనబెట్టేస్తుందా? అనేది వేచి చూడాలి. ఏదేమైనా షారూఖ్-సల్మాన్‌ల అసలైన యాక్షన్ బాటిల్‌ను థియేటర్లలో చూడాలనుకున్న సగటు సినిమా అభిమానులకు మాత్రం ఈ న్యూస్ కాస్త నిరాశ కలిగించే విషయమే.

## ప్రగ్యా జైస్వాల్ ఇష్టమైన రంగులో రాత్రి



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com